వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 294 గురువారం | 06 జూన్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



# చల్లటి కబురు

## చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు

నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించి చురుగ్గా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. అలాగే రానున్న ఐదు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. -వరంగల్ వాయిస్, వరంగల్

# తెలంగాణపై బీజేపీ ఫోకస్

### ఇద్దరికి మంత్రి పదవులు దక్కే చాన్స్

### బీఆర్ఎస్ ప్లేస్‌ను ఫుల్ ఫిల్ చేసేలా ప్లాన్

### కేసీఆర్ అవినీతి, అక్రమాలపైన దృష్టి


### 2028 లక్ష్యంగా స్కెచ్

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాజకీయాలపై గట్టిగానే ఫోకస్ పెట్టింది. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో తిరుగులేని పార్టీగా వెలుగొందిన బీఆర్ఎస్ కనుమరుగు కావడంతో ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసేందుకు బీజేపీ అధిష్ఠానం పావులు కదుపుతోంది. కేసీఆర్ అవినీతి, అక్రమాలపైనా దృష్టి సారించింది. 2028 లక్ష్యంగా స్కెచ్ వేస్తోంది. స్లో అండ్ స్టడీ విన్స్ ద రేస్ ను ఫాలో కావడంద్వారా ఇక్కడ బలంగా పాతుకుపోవచ్చన్న అభిప్రాయంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొంత బలం ప్రదర్శించిన ఆ పార్టీ లోక్ సభ ఎన్నికలతో మరింత బలోపేతమైంది. ఈ ఎన్నికతో పట్టణాలకే బీజేపీ పరిమితమన్న ముద్రను చెరపేసుకొని గ్రామాల్లోనూ బలంగా పాతుకుపోయింది. రాష్ట్రంలో రోజు రోజుకూ బలపడుతున్న బీజేపీ గ్రాఫ్ ను సరైన పద్ధతిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని ఆ పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది మంది ఎంపీల్లో ఇద్దరికి మంత్రి పదవులు కట్టబెట్టడం ద్వారా పార్టీని క్షేత్ర స్థాయిలో విస్తరించవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే తమ ఆలోచనలకు పదును పెట్టిన బీజేపీ శ్రేణులు అసంతృప్తితో ఉన్న బీఆర్ ఎస్ నేతలను ఆకర్షించే పనిలో పడ్డారు.
- వరంగల్ వాయిస్, వరంగల్





వివరాలు 2లో..



2లో..

# బీఆర్ఎస్‌లో బీటలు

## కమలం వైపు 'కారు'చూపులు

### పార్టీ మారేందుకు సిద్ధమౌతున్న బీఆర్ఎస్ లీడర్లు

### మండల, నియోజకవర్గ పదవులపై ఆశలు



8లో

# పోటెత్తిన అభిమానం

### హోరెత్తుతున్న అభినందనలు

### డాక్టర్ కడియం కావ్యకు శుభాకాంక్షల వెల్లువ

### భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ



2లో

### రేపు మధ్యాహ్నం విజేత తేలే అవకాశం

### కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

# కీలకంగా మారిన.. రెండో ప్రాధాన్యం ఓట్లు

# తెలంగాణపై బీజేపీ ఫోకస్



- ఇద్దరికి మంత్రి పదవులు దక్కే చాన్స్
- బీఆర్ఎస్ ప్లేస్‌ను ఫుల్ ఫిల్ చేసేలా ప్లాన్
- కేసీఆర్ అవినీతి, అక్రమాలపైన దృష్టి
- 2028 లక్ష్యంగా స్కెచ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు భారతీయ జనతా పార్టీకి ఊపిరిలూదాయనే చెప్పవచ్చు. గతంలో నాలుగు స్థానాలకే పరిమితమైన ఆ పార్టీ ఎంపీ స్థానాలు నేడు రెట్టింపయ్యాయి. రాష్ట్రంలో ఉద్యమ పార్టీగా చెప్పుకోవడంతోపాటు పది సంవత్సరాలపాటు ఏక చత్రాదిపత్యంగా వెలుగొందిన బీఆర్ ఎస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం కావడంతో పాటు లోక్ సభ ఎన్నికల్లో ఏమాత్రం ప్రభావం చూపకుండా చతికిల పడింది. దీంతో బీఆర్ ఎస్ స్థానంలో పరకాయ ప్రవేశం చేసి రానున్న రోజుల్లో తెలంగాణకు బీజేపీనే పెద్ద దిక్కుగా మార్చేందుకు ఆ పార్టీ అధిష్ఠానం కసరత్తులు ప్రారంభించింది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బీజేపీ హడావిడి చేసింది. కానీ మధ్యలోనే కాడె పడేసినట్టు వ్యవహరించడంతో నాయకుల్లో నైరాశ్యం నెలకొంది. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా పక్కా ప్లాన్ తో ముందుకు సాగాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రజలకు దూరమైన బీఆర్ ఎస్ పార్టీ స్థానంలో బీజేపీని నిలిపేందుకు పక్కా ప్లాన్ తో ముందుకు సాగుతున్నారు.

### ఇద్దరికి మంత్రి పదవులు..

రాష్ట్రంలో నలుగురు ఎంపీలుగా ఉన్న సమయంలోనే ఒక్కరికి మంత్రి పదవి లభించగా నేడు ఎనిమిది మంది ఎంపీలున్నందున ఇద్దరిని మంత్రి పదవులు వరించవచ్చొన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే గతంలో కిషన్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. ఇప్పుడు ఆయనకు ఇస్తారా లేక మరెవరికైనా ఇస్తారా అన్నది చూడాలి. ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వడంద్వారా పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత విస్తరించే అవకాశం అభిస్తుందని ఆ పార్టీ ముఖ్య నేతలు భావిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించింది.





### కేసీఆర్‌పై ఉచ్చు..

మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్న పట్టుదల కాంగ్రెస్, బీజేపీ నేతల్లో కనిపిస్తోంది. ప్రభుత్వ ఏజెన్సీలు కూడా కేసీఆర్‌పై నిఘా పెట్టాయని బీజేపీ పరోక్షంగా హెచ్చరికలు చేస్తోంది. ఎన్నికలకు ముందు కేసీఆర్ చుట్టూ కేంద్ర పెద్దలు ఉచ్చు బిగిస్తున్నట్లు ప్రచారం చేశారు. ఇంతకాలం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలు ఏ క్షణంలోనైనా రంగంలోకి దిగవచ్చని లీకులు ఇచ్చారు. నీటిపారుదల శాఖకు చెందిన అనుచిత చెల్లింపులకు సంబంధించి నిర్దుష్టమైన ఆధారాలు కేంద్ర ప్రభుత్వ వద్ద ఉన్నాయిన బీజేపీ నేతలు బాహాటంగగానే చెబుతున్నారు. ప్రజాధనాన్ని తనకోసం దుబారా చేసిన కేసీఆర్ ను జైలుకు పంపుతామని పదేపదే చెబుతూ వచ్చారు.

### అధికారమే లక్ష్యంగా..

గత ఏడాది నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. సుమారు 19 అసెంబ్లీ స్థానాల్లో ఆ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. దీంతో అధికారంలోకి రావాలన్న పట్టుదల ఇప్పుడు ఆ పార్టీలో మరింత పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ బలం పెరిగింది. కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెబుతున్నారు. ఇకపోతే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమన్న సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకుపోతోంది. బీజేపీకి కులం, మత భేదాల్లేవని.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పుకొస్తున్నారు.

# బీఆర్ఎస్‌లో బీటలు

- కమలం వైపు 'కారు'చూపులు
- పార్టీ మారేందుకు సిద్ధమౌతున్న బీఆర్ఎస్ లీడర్లు
- మండల, నియోజకవర్గ పదవులపై ఆశలు


వరంగల్ వాయిస్, ఫైల్ ఫొటో..

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బీటలు వారింది. ఇప్పటికే పలువురు నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరగ కారులోనే కూర్చున్న మరి కొందరు నేతలు పక్కచూపులు చూస్తున్నారు. కారను వీడి కమలం అందుకునేందుకు సిద్ధపడుతున్నారు. జరిగిన ఎంపీ ఎన్నికల్లో సైతం రెండు తెలుగు రాష్ట్రాల్లో కషాయం ఊహించిన దానికి కంటే ఎక్కవ స్థానాల్లో గెలువటంతో పాటు మూడో సారి కేంద్రంలో అధికారం చేపటడంతో బీఆర్ఎస్ నాయకుల మనసు మారేందుక ఆజ్యం పడింది. ఇదిలా ఉండగా తండా, గ్రామ, పట్టణాల్లో బీజేపీ గతం కంటే ఓటు బ్యాంక్ పెంచుకుంది. మరో పక్క రాష్ట్రంలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాతా తెరువక పోవడంతో ఆ పార్టీ పని ఆయిపోయిందన్న భావన వ్యక్తమవుతోంది. అయితే ఇప్పటికే కాంగ్రెస్ ఫుల్ కావటంలో స్పేస్ ఉన్న బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను సునిషితంగా గమనిస్తూ ఎవరైన పెద్ద మనుషులు మంచి ఆఫర్లు ఇస్తే జంప్ అయ్యేందుకు సిద్ధపడుతున్నారు. ఈ మేరకు గ్రామ, మండల స్థాయి లీడర్లతో డిస్కస్ చేస్తున్నారు. మన బాస్ కూడ బీజేపీలో చేరితే వారి వెంట వెళ్లదాం..! అంటూ మనసులోని మాటలను బయటపెడుతున్నారు.

### డీలిమిటేషన్‌తో మార్పులు..

డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002లోనే నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. తదుపరి నియోజకవర్గాల విభజన 2026 తరవాత జరుగాల్సి ఉంది. దీంతో ఎమ్మెల్యే అభ్యర్ధులు మారే ఆవకాశాన్ని లీడర్లు పసిగడుతున్నారు. తదుపరి ఎమ్మెల్యే ఎన్నికలు నూతన నియోజకవర్గాల్లో జరుగుతాయని అంచన వేస్తున్న నాయకులు ముందే సర్దుకుంటున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అన్ని సిద్దం చేసుకునే పనిలో ఉన్నారు. బీజేపీలో చేరితే గ్రామ, మండల, నియోజకవర్గ స్దాయిలో బాధ్యతలు లభిస్థాయని డిసైడవుతున్నారు. దీంతో లీడర్లు కషాయం వైపు మళ్లేందుకు పావులు కదుపుతున్నారు.

# ఆధునికీకరణను అందిపుచ్చుకోవాలి

**రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సాంకేతికత పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన ఆధునిక యంత్రాల ద్వారా యువత, యువ పారిశ్రామిక వేత్తలు జీవనోపాధిని కల్పించడంలో, జీవన భద్రతను పొందడంలో ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. నేటి ఆధునిక కాలంలో సమయం చాలా విలువైనదని, కాలంతో పాటు పరుగులు తీసి అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం సికింద్రాబాద్, బాలంరాయ్, క్లాసిక్ గార్డెన్ లో ఘర్ ఫ్యాబ్ టీఎక్స్ వాణిజ్య ప్రదర్శన ప్రారంభం అయింది. దేశ విదేశాల్లో ఉత్పత్తి అయ్యే అత్యాధునిక సాంకేతికతను కలిగిన మెషిన్లను ఇక్కడ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. స్టాల్స్ ను తిలకిస్తూ, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు జ్ఞాపిక అందచేసి శాలువతో సన్మానించారు. ఈ ప్రదర్శనలో నిర్వాహకులు వర్ధాన్ ఈవెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో బీపీ.మిశ్రా, జాతీయ, రాష్ట్ర, స్థాయి మేర సంఘం, దర్జీ సంఘం నాయకులు పొడిశెట్టి నరసింగారావు, సంఘేవార్ , డీకొండ నర్సింగ రావు , రమేశ్, శిరీష ప్రతిమ, తదితరులు పాల్గొన్నారు.




# పీహెచ్‌సీలో మందులు కరువు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఎస్ ఆర్ ఆర్ తోట, కరీమాబాద్ లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కరువు ఏర్పడింది. వివిధ వ్యాధులతో వెళ్లే వారికి ట్యాబ్లెట్లు లేవనే సమాధానమే వస్తోంది. ఏ వ్యాధితో అక్కడికి పోయినా జ్వరం టాబ్లెట్లు చేతిలో పెట్టి పంపిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సమస్యలను పరిష్కరించాలని కమ్యూనిస్టులు అనేక ఉద్యమాలు చేసినప్పటికీ పట్టించుకునేవారే కరువయ్యారన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అన్ని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

# కొత్త చట్టాలపై అవగాహన అవసరం



## సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** జులై 1 నుంచి అమలు కానున్న నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీసు అధికారికి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ జోన్ డీసీపీ పోలీస్ అధికారులు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విడతల వారీగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక ములుగు రోడ్డులోని ఎల్ బీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతులను సెంట్రల్ జోన్ డీసీపీ ముఖ్యం అతిధిగా హాజరై శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. వరంగల్, హనుమకొండ డివిజన్లకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో డీసీపీ మాట్లాడుతూ జులై 1 నుంచి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జులై 1 నుంచి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతల వారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు నందిరామ్ నాయక్, దేవేందర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్లు గోపి, శివకుమార్, మల్లయ్య, సంజీవ్, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డితో పాటు ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖరీఫ్‌కు సిద్ధమవుతున్న రైతన్నలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తొలకరి చినుకులతో ఆనందంతో తమకున్న భూములను ఈ ఖరీఫ్ సీజన్ లో దుక్కులు దున్నుకొని విత్తనాలు చల్లుకోవడం కోసం భూములను సిద్ధం చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల రైతులు దుక్కులు దున్ని పత్తి, మిరప, ఇతరత్రా పంటలకు సంబంధించిన విత్తనాలను వ్యవసాయ కూలీలతో విత్తించడం జరుగుతుంది.

## బడి బాట ర్యాలీ




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బడి బయట ఉన్న పిల్లలు బడిలో చేరే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు పిలుపునిచ్చారు. తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో గురువారం స్థానిక ఎంఈఓ గుగులోతు రాము ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు పాల్గొని ప్రాథమిక పాఠశాల, జిల్లా సెకండరీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమానికి సంబంధించిన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

## శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** అమావాస్యను పురస్కరించుకొని గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో శివుడికి, గణపతికి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా-రేణుక దంపతుల ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు నిర్వహించారు. గోలి శంకరయ్య-లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు గోలి వీరన్న-రజిత, అల్లుళ్లు అంజయ్య-వీరమణి, కూరేళ్ల ఉపేందర్-రేణుక దంపతుల ఆధ్వర్యంలో ప్రజలకు భక్తులకు అన్నదానం చేశారు. గందె బుచ్చయ్య విజయలక్ష్మిల జ్ఞాపకార్థం వారి కుమారుడు గందె మంజుల శ్రవణ్ కుమార్ స్వీట్ ను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ప్రతినెల అమావాస్య రోజున ఆలయంలో పూజలు, అర్చనలు, అభిషేకాలు, అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు అంబాటి రాంబాబు నేత, ప్రముఖ జర్నలిస్ట్ కృష్ణమూర్తి నేత, వేద కుమార్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సచ్చి వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరాం నాయక్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని, ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, గ్రామ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, మండల నాయకులు నరేష్, గంజి గోవర్ధన్, ఎండీ మౌలానా, సతీష్, మల్లేష్, వరిపెల్లి ఉప్పలయ్య, జిలకర యాలాద్రి, యాకూబ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్కే అజ్గర్ అలీ, సట్ల యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్, గుండ్లపెల్లి యాకయ్య, తోట యాకయ్య, లింగమూర్తి, మంగీలాల్, బిచ్చా నాయక్, సోమయ్య, భూతరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి కె. అభిమన్యుడుతో కలిసి మహబూబాద్ పట్టణంలోని విత్తన దుకాణం, కిసాన్ అగ్రిమాల్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విత్తన దుకాణాల్లో ఉన్న పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న విత్తనాల స్టాక్ వివరాలు స్వయంగా పరిశీలించడం జరిగింది. ధరల పట్టిక ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్, రోజు వారీగా జరిగిన అమ్మకం, రైతుల వివరాలు, రైతుల వారీగా అమ్మిన విత్తన రిజస్టర్లను పరిశీలించారు. దుకాణంలో అనుమతిలేని విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మే విధంగా చూడాలని తెలిపారు. ప్రతిరోజు వచ్చిన సరుకు వివరాలు, రైతులకు అమ్మిన విత్తనాల వివరాలు, ముగింపు స్టాక్ -వివరాలు రికార్డులో రాయాలని, లూస్ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించరు. జిల్లాలో డివిజన్, మండలాల వారీగా టాస్క్ ఫోర్స్ టీంలు ( పోలీస్, రెవెన్యూ, వ్యవసాయశాఖ) అధికారులతో ఏర్పాటు చేశమని, ఈ టాస్క్ ఫోర్స్ టీంలు ప్రతి రోజు విత్తన దుకాణాలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకొని ప్రతిరోజు రిపోర్ట్-సబ్మిట్ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై నిర్లక్ష్యం

## అధికారులు తీరుపై విమర్శలు

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని కడారి గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంపై గ్రామస్తులు వారి ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. గ్రామస్తులకు కావలసిన పనులు చేపట్టకుండా గ్రామానికి కావలసిన పనులను నిర్ణయించి వాటిపై గ్రామస్తులతో, కార్మికులతో చర్చించకుండా పనులు చేపట్టడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గ్రామం నుంచి చెరువులోకి వెళ్లే నీరుని సజావుగా వెళ్లనీయకుండా ఆపుతున్న కాలువను సక్రమంగా తీర్చిదిద్దకుండా దానిని నిర్లక్ష్యం చేస్తూ అనవసరంగా చెరువులో బొందలు తీస్తూ ఆ మట్టిని తరలిస్తూ వృధా చేస్తున్నారని, దీంతో ఎటువంటి ఉపయోగం ఉండదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత వర్షాకాలంలో అతివృష్టి కారణంగా వరదలు ఎక్కువగా వచ్చి వరద చెరువులోకి వెళ్లే దారి లేకుండా చెరువు పక్కనే ఉన్న ఇండ్లు మునిగిపోవడం వల్ల ఎంతో మంది నిరాశ్రయులు అయ్యారు. ఆ కాలువలను శుభ్రం చేసి నీరు వెళ్లే విధంగా ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవచ్చని, అయినా కూడా ఆ పథకాన్ని ఆ పనికి ఉపయోగించకుండా వారి సొంత నిర్ణయాలతో అధికారులు పనులు చేపట్టడం వల్ల గ్రామానికి ఎటువంటి లాభం జరగడం లేదని మండిపడ్డారు. ఉపాధి



హామీ పథకం ద్వారా కూలీలు లబ్ధి పొందుతున్నారు తప్ప ఆ పని ద్వారా గ్రామానికి చేకూరిన లాభం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఫీల్డ్ ఆఫీసర్లు వెంటనే గ్రామం నుంచి ప్రధానంగా చెరువులోకి వెళ్లే వరద కాలువను ఉపాధి హామీ పథకంలో శుభ్రపరిచి ముంపుకు గురయ్యే నివాసాలను పరిరక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆక్రమణకు గురవుతున్న చెరువును రక్షించాలని గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగుతామని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# పేదోడిపై పంచాయతీ కార్యదర్శి పెత్తనం

## కార్యదర్శి రాంబాబుపై చర్యలు తీసుకోవాలి
### ఎంపీడీఓకు బాధితుడి వినతి



**వరంగల్ వాయిస్, రేగొండ :** రేగొండ ఉమ్మడి గొరికొత్తపల్లి మండలంలోని చిన్న కోడెపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబు పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన పెరాల మోహన్ ఎంపీడీఓ వేంకటేశ్వర రావుకు ఫిర్యాదు చేశారు. బాధితుడు మోహన్ తెలిపిన వివరాల ప్రకారం చిన్నకోడేపాక గ్రామానికి చెందిన భూలక్ష్మి సర్కిల్ వద్ద ఇటీవల కొనుక్కున్న స్థలంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. తనకు ఆర్థిక ఇబ్బందుల వల్ల బేస్ మెంట్ పిల్లర్లు లేపి వదిలేశారు. కాగా, తన స్తోమతను బట్టి ఇంటి పైకప్పు బిల్డింగ్ లేపుతామని అనుకొని గత పది రోజుల క్రితం కంకర, ఇసుక, మొరం తీసుకువచ్చి తన ఇంటి పరిసరాల్లో పోయించాడు. గత మూడు రోజుల క్రితం వర్షం కురవగా నీరు ఆగిందని ఇంటి యజమాని మోహన్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నోటీసులు ఇవ్వకుండా గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషుల సహకారంతో జేసీబీ తీసుకువచ్చి గ్రామ పంచాయతీ సంబంధించిన ట్రాక్టర్ లో మొరం, కంకర, ఇసుక మొత్తాన్ని ట్రాక్టర్ల లోకి ఎత్తి ఊరికి చివర్లో పారబోశాడని, తాను ఎంతో కష్టపడి తన కుటుంబ పోషణను చేసుకుంటూ, ఇబ్బందులకు ఓర్చుకుంటూ ఇంటిని నిర్మించుకుంటున్నానని, అప్పు తెచ్చి మొరం, కంకర తీసుకువచ్చానని, కావాలని నాపై కక్ష కట్టి పంచాయతీ కార్యదర్శి రాంబాబు, పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ డ్రైవర్ రమేష్ ఇద్దరు కలిసి నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. తనకు అన్యాయం చేసిన పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ట్రాక్టర్ డ్రైవర్ రమేష్ పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని వేడుకున్నారు.

## స్క్రాప్ వేలంపాట




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న అపరిచిత, గుర్తు తెలియని వాహనాలు, పోలీస్ వాహనాలకు చెందిన టైర్లు, బ్యాటరీలు, విడి సామాగ్రిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు వేలం పాట వేశారు. అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో డీసీఆర్ బీ సీఐ సత్యనారాయణ, ఎస్బీ ఇన్ స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, ఏఓ సూపరింటెండెంట్ బి.సోములు నాయక్ ఆర్ఐ(ఎంటీఓ) సమక్షంలో గురువారం 6న మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ వేలం పాట నిర్వహించారు. సుమారు 50మంది పైగా ఆసక్తిగా వేలం పాటలో పాల్గొనడం జరిగింది. ఈ వేలంపాటలో మొత్తం స్క్రాప్ రూ. 90,500లకు వేలం వేశారు. ఈ మొత్తం సొమ్మును జిల్లా ట్రెజరీలో డీడీద్వారా జమ చేశారు.

## ఎంపీ గడ్డం వంశీని కలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని వీ6న్యూస్ కార్యాలయానికి వర్ధన్నపేట శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం చెన్నూరు శాసనసభ్యుడు గడ్డం వివేక్ వెంకటస్వామి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, ఇటీవల పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన గడ్డం వంశీకృష్ణకు బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట ఆచార్య బన్న ఐలయ్య, న్యాయవాది గడ్డం విష్ణువర్ధన్‌తో పాటు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## వాల్మీకి కులస్తులకు అండగా ఉంటా
### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని ఆయన నివాసంలో వాల్మీకి సంఘం నాయకులు, మడికొండ వాల్మీకి కులస్తులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య ఎంపీగా గెలవడంతో తన నివాసానికి చేరుకున్న మడికొండ వాల్మీకి కులస్తులు ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్మీకి కుల సంఘంపై ఎప్పటిలాగే తమ ఆదర అభిమానాలు ఉండాలని కడియం శ్రీహరిని కోరారు. స్పందించిన కడియం శ్రీహరి తను ఎప్పుడు వాల్మీకి కులస్తులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు నిగ్గుల వెంకట ప్రసాద్, మడికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమూర్తి, రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకుడు, కుర్ల రాజు, గ్రామ వాల్మీకి కుల సంఘం పెద్ద భోగి లింగయ్య, మండల రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చేది భిక్ష కాదు రాజ్యాంగ హక్కు
### స్థానిక సంస్థల్లో వాటా ఇచ్చే వరకు వదలం
### రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తరతరాలుగా ఎంతో శ్రమ చేస్తూ దోపిడి రాజకీయ పార్టీల జెండాలు మోస్తున్న బీసీలకు ఇచ్చేది భిక్ష కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆ హక్కులు సాధించడం కోసం ప్రతి బీసీ ఉద్యమించాలని, ఆత్మగౌరవానికి భంగం కలిగినప్పుడు తెగించి పోరాటం చేయక తప్పదని, రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్–కుల జనగణన అనే అంశంపై హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రులు, ఎం.పి, ఎమ్మెల్యే, రాష్ట్ర స్థాయి పదవులన్ని అనుభవిస్తున్న ఆధిపత్య కులాలు కనీసం స్థానిక సంస్థల్లో కూడా బి.సి లకు అవకాశం ఇవ్వరా? ఈ దేశం ఏమైనా ఆధిపత్య పార్టీల జాగీరా? అని ఆయన ప్రశ్నించారు. ఇకముందు జరగనున్న చారిత్రిక పోరాటంలో ప్రతి ఒక్క బీసీ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పట్టణాల్లో జరుగుతున్న సమావేశాలు, చైతన్యం గ్రామాల్లోని ప్రజలకు చేరకపోవడం వల్ల దోపిడి చేస్తున్న వారికే అణగారిన ప్రజల ఓట్లు వేస్తున్నారని ఈ స్థితి మారనంత వరకు అణగారిన ప్రజలకు విముక్తి జరగదని ఆయన అన్నారు. అణగారిన ప్రజలకు చైతన్యం లేక, శక్తి లేక మండల్ కమిషన్ అమలుకు 13 ఏండ్లు పట్టిందని, బీసీల ఓట్లు ఎక్కువగా ఉన్నా, బీసీలు ఎందుకు గెలవలేకపోతున్నారో ఆలోచన చేయాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన అన్ని అంశాలతో పాటు కుల జనగణన సాధించుకోవాలని, మేమంత మందిమో మాకంత వాటా న్యాయమైన, ధర్మమైన డిమాండ్ సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన కుల జనగణన చేయకుండా, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు జరపాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని బీసీ సంఘాల ధర్నాలు చేసి ప్రశ్నించడం వల్ల వెనక్కి తగ్గిందని, అధికారం చేపట్టి ఆరు నెలలు అయినా జనగణన గురుంచి ఊసెత్తని ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ అభివృద్ధికి దోహదం చేసే కామారెడ్డి డిక్లరేషన్ అంశాల సాధనకు జరుగబోయే ఉద్యమంలో రాష్ట్రంలోనున్న బీసీలు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా సాధనతో పాటు రానున్న రోజుల్లో చట్టసభల్లో బీసీ వాటా సాధన ద్వారానే బీసీల విముక్తి సాధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈ.వెంకటేష్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్లు, అఖిలభారత యాదవ మహాసభ కార్యదర్శి రమేష్ యాదవ్, వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, సంజీవ్ నాయక్, బోల్ల కరుణాకర్, జగన్ మోహన్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్టు రమణ కుమార్, హరిత్ రూడ, అనంతుల రామ్మూర్తి గౌడ్, కాంద్ర నరసింహ యాదవ్, దేశం మహేశ్ గౌడ్, రాజు, జిల్లా నరేందర్, విద్యార్థి నాయకులు కిరణ్ కుమార్, లింగం, దత్తాత్రేయ, ఏటిగడ్డ అరుణ, డాక్టర్ కీర్తిలత గౌడ్, శ్రీహరి యాదవ్, నాగరాజు, కామేశ్వర్ రావు, ఏలేశ్వరం వెంకటేష్ తదిరులు పాల్గొని ప్రసంగించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం




**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మండలంలోని గుర్రలకుంట తండా గ్రామ పంచాయతీ శివారు ధన్యతండాకు చెందిన నునావాత్ శ్రీను (46) గురువారం రాత్రి గుండెపోటు మృతి చెందాడు. కటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి భోజనం తర్వాత నిద్రకు ఉపక్రమించే గ్రమంలో చాతిలో నోప్పి వస్తుందని తెలపటంతో సమీపంలోని ఆర్ఎంపీ వైద్యులు వద్దకు తీసుకెళ్లుతుండగా మార్గమద్యలోనే తుదిశ్వాస వీడాడు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నున్న రమణ, చిక్క సత్యనారాయణ,భాగం నర్సింహా రావు, పోటు చంద్రం, మాజీ సర్పంచ్ జానకీ వెంకట్రాం తదితరులు మృతదేహాం వద్ద నివాళర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. నున్న రమణ ఆర్దిక సహాయం అందించారు

## పీజీ 4వ సెమిస్టర్ పరీక్షలు రీషెడ్యూల్

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్ష టైం టేబుల్ ను రీషెడ్యూల్ చేస్తూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బీఎస్–ఎల్ సౌజన్య నేడు విడుదల చేశారు. ఇందులో మొదటి పేపర్ జూన్ 11న, రెండవ పేపర్ జూన్ 13న, మూడవ పేపర్ జూన్ 15న, నాల్గవ పేపర్ జూన్ 19న, ఐదవ పేపర్ జూన్ 21న, అరవ పేపర్ జూన్ 24న ఉనట్టు వారు తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల మధ్య జరుగుతాయని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలు వెబ్ సైట్ లో చూడవచ్చని తెలిపారు.

## బీసీల రిజర్వేషన్లను తగ్గిస్తే సహించం
### చింతకింది కృష్ణమూర్తి నేత



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** బీసీలకు 43శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలో కేటాయించాలని, కుల గణన చేసి బీసీలకు రావాల్సిన వాటా బీసీలకు కేటాయించాలని బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, ఆరు కార్పొరేషన్ చైర్మన్లలో బీసీలకు అవకాశాలు కల్పించాలని కోరారు. ముఖ్య మైన డిమాండ్ లు ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి కులగణన బిల్లుకు ఆమోదం తెలపాలని, కులగణనకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కుల గణన విధివిధానాల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని, కులగణనలో బిహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని సూచించారు.

# రేపు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల బ్యారేజీల సందర్శన



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** రేపు మధ్యాహ్నం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సందర్శించనున్నారు. మంత్రి వెంట ఇరిగేషన్ ఈఎన్సీ అనిల్‌కుమార్, ఇతర నీటిపారుదల శాఖ అధికారులు ఉంటారు. ఎన్ డీఎస్ఏ మధ్యంతర నివేదిక సూచనల మేరకు కొనసాగుతున్న పనుల పురోగతి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బృందం పరిశీలిస్తారు. రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరదల నేపథ్యంలో చేపడుతున్నరక్షణ పనులను మంత్రి సమీక్షించనున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను ఎల్ అండ్ టీ, ఆఫ్కాన్స్, నవయుగ వర్క్ ఏజెన్సీలు చేపట్టాయి. బ్యారేజీల మరమ్మతులు, వర్క్ ఏజెన్సీలు చేపట్టిన పనులు, ప్రస్తుత బ్యారేజీల పరిస్థితిని మంత్రికి నిర్మాణ సంస్థల టాప్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు వివరిస్తారు. బ్యారేజి పరిస్థితి, వాటి మరమ్మతుల ప్రోగ్రెస్ గురించి రేపు మధ్యాహ్నం 2 గంటలకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడతారు. చాపర్ ద్వారా సుందిళ్లకు చేరుకొని మధ్యాహ్నం 1 గంటల వరకు సుందిళ్ల బ్యారెజీని మంత్రి పరిశీలించనున్నారు. అనంతరం అన్నారం చేరుకొని బ్యారేజి పరిశీలన, అక్కడి నుంచి మేడిగడ్డ బ్యారేజి విజిట్ ఉంటుంది.

# ప్రజల తీర్పును శిరసావహిస్తా

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపు అనేది సహజమని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని, ప్రజల పట్ల నిబద్ధతతో ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీని చేస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ, వారి ఓట్లను దండుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలతో పాటు డబ్బులను కూడా పంపిణీ చేసి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. ప్రజల తీర్పును శిరసావహిస్తానని, రానున్న రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. 64మంది ఎమ్మెల్యేలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లకే పరిమితమైందని, ఆరు నెలల్లోనే ఇంత వ్యతిరేకత వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో, ముఖ్యమంత్రి ఇంతకుముందు ఎంపీగా గెలుపొందిన మల్కాజిగిరిలో సైతం బీజేపీ అభ్యర్థులు గెలిచారంటే సీఎం పాలన ఏ విధంగా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు. 6 గ్యారంటీలో 13 అంశాల్లో ఐదు హామీలను నెరవేర్చకుండానే నెరవేర్చిందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఇంకా, ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధి ఆక్షేపణ లేకుండా చేస్తున్నటువంటి ముఖ్యమంత్రికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయ ఢంకా మోగించిందన్నారు. ఇది కూడా సీఎం జిల్లా కావడం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ని సైతం ఓడిపోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులంతా కలిసి 15 ఎంపీలను గెలుస్తామని చెప్పినటువంటి వారు 8 సీట్లు గెలిచారని, వారి అంచనాలు తలకిందులు అయ్యాయని అన్నారు. బీజేపీ కూడా దేశవ్యాప్తంగా అనుకున్న స్థానాలు గెలవలేక పోయిందని, బీజేపీపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, అందుకే పార్లమెంట్ స్థానాలు భారీగా తగ్గాయన్నారు. ఎన్ డీఏ కూటమిలోని పార్టీలతో జతకట్టి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మరొకసారి కాబోతున్నారే తప్ప, 400 సీట్లు గెలుస్తామన్న బీజేపీ గతంలో గెలిచిన సీట్లు కూడా గెలవలేదని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు జాతీయ పార్టీలను చూసి ఓటేశారని అన్నారు. అయినా కానీ, వరంగల్ లోక్ సభ స్థానంలో సుమారు రెండు లక్షల 30 వేలు ఓట్లు బీఆర్ఎస్ పార్టీకి రావడానికి కృషి చేసినటువంటి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, మాజీ ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, చిహ్నాల మార్పుల పైన, తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పైన దృష్టి పెట్టకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతల సారంగపాణి, నార్ల గిరి రమేష్, నయీముద్దీన్, చింతం యాదగిరి, సయ్యద్ మసూద్, బండి రజనీ కుమార్, జోరిక రమేష్, పోలపల్లి రామ్మూర్తి, చంద్రమోహన్, సల్వాజి రవీందర్ రావు, రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఖలీల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలపై వైద్యాధికారుల సమీక్ష



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఐడీఓసీలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి అధ్యక్షతన గురువారం మహబూబాబాద్ జిల్లాలో గత సంవత్సరం ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు జరిగిన 12 మాతృ మరణాలపైన జిల్లాలలోని మెడికల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రసూతి మరణం అనేది గర్భవతిగా ఉన్నప్పుడు లేదా గర్భం ముగిసిన 42 రోజులలోపు, తీవ్రతరం కాబడిన ఏదైనా కారణంతో మరణించిన మహిళ (లేదా బాలిక) మరణాన్ని మాతృ మరణం అంటారని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద గానీ, రెఫరల్ హెల్త్ ఫెసిలిటీ వద్ద లేదా ప్రసూతి కొరకు తీసుకొని వెళుతున్నప్పుడు మార్గం మధ్యలో గానీ సంభవించే ప్రతి ప్రసూతి మరణాన్ని 24 నుంచి 48 గంటలలోపు తెలియజేయాలని ఆయన తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ఒక గర్భిణీ తను గర్భం ధరించిన వెంటనే కుటుంబ సభ్యులకు తెలియచేసి దగ్గరలోని ఆరోగ్య కార్యకర్త వద్ద నమోదు చేయుంచుకోని క్రమం తప్పకుండా డాక్టర్లతో పరీక్షుంచుకొవాలన్నారు. వారు చెప్పిన సూచనలు సలహాలు పాటించడం వలన ప్రసూతి మరణాలను నివారించవచ్చని పేర్కొన్నారు. నాణ్యమైన ప్రసూతి, నవజాత ఆరోగ్య సేవలను పొందడంలో భవిష్యత్తులో లోపాలను నివారించడానికి చర్యలను గుర్తించవచ్చని ఆమె తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్రాములు మాట్లాడుతూ గర్భం, ప్రసవ సమయంలో ప్రతి సంవత్సరం అర మిలియన్ మంది మహిళలు మరణిస్తున్నారని అంచనా వేయబడిందన్నారు. ఈ సమీక్షాసమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విద్య, గూడూర్ సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్, ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్లు, మహేందర్ రెడ్డి, పురుషోత్తమ్, కేవీ రాజు, గీత, ఇంచార్జ్ డీపీహెచ్ఎన్ఓ మంగమ్మ, ఎన్‌హెచ్ఎం డీపీఓ రుక్ముద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ అసిస్టెంట్ డివిజినల్ రైల్వే మేనేజర్ (ఏడీఆర్ఎం)లు సుబ్రహ్మణ్యం, గోపాల్ నాయక్ లు మహబూబాబద్ రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రైల్వే అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. రైల్వే స్టేషన్ లో ఏడీఆర్ఎంలు డివిజనల్ అధికారులతో కలసి పరిశీలించారు. విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకొని అమృత్ భారత్ లో భాగంగా రూ.40 కోట్ల వ్యయంతో చేపట్టే పలు నిర్మాణపు పనులను వారు పరిశీలించారు. బుకింగ్ కార్యాలయం, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, స్టేషన్ మాస్టర్ కార్యాలయం, మరుగు దొడ్లు, వెయిటింగ్ హాల్లు, తదితర కార్యాలయాల నిర్మాణపు పనులను పరిశీలించారు. నిర్మాణపు పనులను గడువులోగా పూర్తి చేయాలని గుత్తేదారుడిని ఆదేశించారు. సిబ్బంది పనితీరుపై వాకబు చేశారు. అక్కడ వసతి ఏర్పాట్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో అన్ని శాఖల రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఆర్ఎం గోపాల్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ సికింద్రాబాద్ డివిజన్ లో అమృత్ భారత్ లో భాగంగా 20 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని, 12 మీటర్ల వంతెన, ఏసీ, వీఐపీ, జనరల్ వెయిటింగ్ హాల్లు, ఆధునిక హంగులతో పార్కింగ్ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ తదితర నిర్మాణ పనులను పరిశీలించామన్నారు. మధిర, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ రైల్వే స్టేషన్లను అధునికరిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# కొంగాల ఘటనపై మావోయిస్టుల లేఖ విడుదల

## ఏసు కుటుంబానికి మావోయిస్టుల సానుభూతి

**వరంగల్ వాయిస్, వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని కొంగాల అటవీ ప్రాంతంలో జరిగిన ఘటనపై వాజేడు వెంకటాపురం ఏరియా కార్యదర్శి శాంత పేరిట సోషల్ మీడియా వేదికగా మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. లేఖలో పేర్కొన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయి.'3వ తేదీన కొంగాల అడవుల్లో కర్రెగుట్టపై వేట కోసం వెళ్లి బూబీట్రాప్ ని తొక్కడంతో అది పేలి జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు మరణించాడు. అతని కొడుకు స్వల్పంగా గాయపడ్డాడు. అందుకు మేము చింతిస్తున్నాం. ఈ ఘటనలో చనిపోయిన ఇల్లెందుల ఏసు కుటుంబానికి మా పార్టీ తరఫున సానుభూతి తెలియపరుస్తున్నాం. సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్ ప్రయోజనాలకు అడవులను కట్టపెట్టడానికి స్థానిక ప్రజలకు అడవులపై ఎలాంటి హక్కులు లేకుండా చేసి ఆదివాసీలను అడవుల నుంచి తరిమి వేయాలనే పథకం రూపొందించారు. కగార్ పేరుతో మావోయిస్టు పార్టీపై, ప్రజలపై దాడులు చేస్తూ నరసంహారం కొనసాగిస్తూ%ొ% ప్రజల్లో భయంకర పరిస్థితులు కల్పిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే వాజేడు- వెంకటాపురం ఏరియాలో కూడా మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో దాడులు కోనసాగుతున్నాయి. మా దళాల సమాచారం కోసం కొంతమంది లంపెన్ సెక్షన్ ను స్వల్ప ఆర్థిక ప్రయోజనాలతో ప్రలోభ పెట్టి ఇన్ ఫార్మర్ గా మార్చుకుంటున్నారు. వేటగాళ్ల వేషంలో ఇన్ ఫార్మర్లకు సెల్ ఫోన్ లు ఇచ్చి అడవుల్లోకి పంపుతున్నారు. మీరు ఇచ్చే సమాచారం ఆధారంగా తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్ గఢ్ పోలీసులు కలిసి నిరంతరం కూంబింగ్ లు చేపడుతున్నారు. మార్చి 6న వేటగాళ్ల రూపంలో అడవుల్లోకి వచ్చిన ఇన్ ఫార్మర్ల ద్వారా సమాచారం తెలుసుకున్న గ్రేహౌండ్స్ పోలీసులు పిట్టపడా అడవుల్లో మా దళంపై దాడి చేశారు. ఈ దాడిలో మా సహచర కామ్రేడ్స్ సంతోష్ (సాగర్)తో పాటు, మనీరామ్, లక్ష్మణ్ లు అమరులయ్యారు. ఈ ఘటన తరువాత మరింత కూంబింగ్ ను పెంచి అడవులను జల్లెడ పడుతూనే ఉన్నారు. మా ఆత్మరక్షణ కోసం ప్రజలు నిత్యం పనులు చేసుకునే స్థలాల్లో కాకుండా ప్రజలు తిరగని ఎత్తయిన కొండలపై అనేక ట్రాపులను ఏర్పాటు చేశాము. ఈ విషయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ అడవుల్లోకి రాకూడదని తెలియజేశాము. దానితో ప్రజలెవరూ అడవుల్లోకి వెళ్లడం లేదు. కానీ, పోలీసులు మాత్రం మావోయిస్టు పార్టీ దళాల సమాచార సేకరణతో పాటు, పోలీసులు కూంబింగ్ కు వెళ్లేదారులను క్లియర్ చేయడానికి వేట పేరుతో కొద్దిమంది అమాయక ప్రజలను అడవుల్లోకి పంపి తమ రక్షణ కవచంగా ఉపయోగించుకుంటున్నారు. ఇల్లందుల ఏసును పోలీసులే మా సమాచారం కోసం పంపారు. అతను మరణించిన తరువాత ఈ ఘటనకు బాధ్యులైన పోలీసులే ఎలాంటి బాధ్యత వహించకుండా మావోయిస్టు పార్టీపై తోసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటనకు పోలీసులే పూర్తి బాధ్యత వహించాలి. ఈ ఘటనను సాకుగా చూపి మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా వారి కుటుంబాలను, కొద్ది మంది పని పాట లేని లంపెన్ సెక్షన్ యువకులను కూడగట్టి వారి ద్వారా ధర్నాలు చేయిస్తున్నారు. పోలీసులు అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను వ్యతిరేకించమని ఇల్లెందుల ఏసు కుటుంబానికి, ప్రజలకు పిలుపునిస్తున్నాం.. ప్రజలారా కేంద్ర, రాష్ట్ర దోపిడీ ప్రభుత్వాలు ప్రధానంగా బ్రాహ్మణీయ, హిందుత్వం, ఫాసిస్టు పాలకులు ఇక్కడి అడవులను, ఖనిజ సంపదను, సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు కట్టబెడుతున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే. ఈ ప్రజా వ్యతిరేక అభివృద్ధి నిరోధక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న ప్రజలపై మావోయిస్టు పార్టీపై విప్లవ ప్రతిఘాతుక వ్యూహాత్మక కాగార్ పేరుతో నిర్ణయాత్మక దాడిని కొనసాగిస్తున్నారు.

ఈ ఐదు నెలల కాలంలో కగార్ పేరుతో పదుల సంఖ్యలో సాధారణ ప్రజలను చంపి నరసంహారం సృష్టించారు. దీంతో అనివార్యంగా ప్రజలను యుద్ధంలోకి దింపుతున్నారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు నేడు అభివృద్ధి నిరోధకులు బ్రాహ్మణీయ హిందుత్వవాదులు కొనసాగిస్తున్న క్రూరమైన కగార్ దాడికి వ్యతిరేకంగా పోరాడక తప్పని పరిస్థితి ఏర్పడింది. కనుక, ఈ దాడిని ఓడించడం ప్రజలందరి బాధ్యత కూడా పోరాడమని పిలుపునిస్తున్నాం' అంటూ లేఖలో పేర్కొన్నారు.

# సమ సమాజ స్థాపనకు ఉద్యమించిన నేత చంద్ర




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దున్నేవారికి భూమికి కావాలని, భూస్వామ్య దోపిడీ వ్యవస్థకు, అంతరాలు లేని సమ సమాజం కోసం ఉద్యమించిన గొప్ప నేత సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. గురువారం హనుమకొండలోని బాలసముద్రం సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి 118వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరాలు లేని సమాజం కోసం, భూస్వామ్య, వెట్టి చాకిరి , బానిసత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు దున్నేవానికి భూమి కావాలని నినదించి వందల ఎకరాల భూమిని పేదలకు పంచిన ప్రముఖులలో చంద్ర రాజేశ్వరరావు ఒకరని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి సలహాలు ఇచ్చి తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛా వాయువులను ప్రజలు పీల్చుకోవడానికి కృషి చేసిన మహనీయుడన్నారు. అంతరాలు లేని సమాజ సమాజ స్థాపన కోసం, అంటరానితనాన్ని రూపుమాపేందుకు సహపంక్తి భోజనాలు పెట్టి అందరం సమానమని, కులాలకు, అతీతంగా మతాలకతీతంగా భారత ప్రజలు శాంతి కోసం కృషి చేయాలని చాటి చెప్పారన్నారు. భారతదేశానికి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 25 సంవత్సరాలు పనిచేసి అన్ని వర్గాల ప్రజల కోసం సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేసిన మహనీయుడు చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. దేశ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేద వాడికి విద్యా, వైద్యం, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, కూడు, ఉపాధి అవకాశాలు లేక సుమారు 40 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తుండడం బాధాకరం శోచనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు ముందుండి తమ వంతు పాత్ర పోషించాలని చంద్ర రాజేశ్వరరావు తపన పడేవారని తెలిపారు. అలాంటి మహా గొప్ప వ్యక్తి ఈ దేశం కోల్పోయిందని, ప్రజలు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగం రక్షించడం కోసం ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మునగాల భిక్షపతి, కర్రె లక్ష్మణ్, జక్కు రాజు గౌడ్, కామెర వెంకటరమణ, భాషబోయిన సంతోష్, ఏశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట , జీల్గుల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా



పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పునః ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో అవినీతిపై చర్యలేవీ

## ఎల్‌హెచ్‌పీఎస్ నేత బోడ రమేష్ నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొను ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం శనిగపురం రెవెన్యూ గ్రామంలో వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను, వారి కుటుంబ సభ్యులకు వారసత్వంగా వస్తున్న భూములు సర్వేనెంబర్ 275, 278, 279లలో దాదాపు 40 ఎకరాల భూమిని కొంతమంది భూకబ్జాదారులు లాక్కున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధుల అండదండలతో నిరక్షరాస్యులైన గిరిజనుల సంబంధించిన కోట్లు విలువచేసే భూములను కబ్జా చేసుకుని రెవెన్యూ అధికారులను మున్సిపాలిటీ అధికారులను, సబ్ రిజిస్ట్రార్ అధికారులను ప్రలోభ పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, అక్రమంగా గృహ నిర్మాణ అనుమతులు పొంది, అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటున్నారని తెలిపారు. ఈ భూముల విషయంలో గత 12 సంవత్సరాల నుంచి జిల్లా కోర్టు, హైకోర్టు, రాష్ట్ర, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లలో సర్వే నెంబర్ 275, 278, 279 కేసు పెండింగ్ లో ఉన్న కూడా భూకబ్జాదారుల మద్దతుగా మున్సిపాలిటీ అధికారులు అనుమతులు ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ అనుమతులను రద్దు చేయాలని, గతంలో దాదాపు రెండు సంవత్సరాల క్రితం నుండి ఒక వార్డ్ కౌన్సిలర్ మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్న కూడా అతడికి న్యాయం చేయలేదన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలలో ఒక్కొక్క సర్టిఫికెట్ కు ఒక్కొక్క అధికారి ఒక్కొక్క రేటును ఫిక్స్ చేసి తమ సేవలను అధికారులు అమ్ముకుంటున్నారని ఆరోపించరు. వెంటనే జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి మహబూబాబాద్ మున్సిపాలిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ స్థలాలపై కోర్టులలో తుది తీర్పు వచ్చేంతవరకు ఇచ్చిన గృహ నిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేసి, అమాయక నిరక్షరాస్యులైన గిరిజన రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ఈనెల 11న దాదాపు వందల మందితో మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితుడు వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు నాయక్, భూక్య బాలాజీ నాయక్, బావ్ సింగ్ నాయక్, లాల్ సింగ్ నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బలగం మొగిలికి మెరుగైన చికిత్స



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాలతో వరంగల్ సంరక్ష హాస్పిటల్ లో మూత్ర సంబంధిత వ్యాధులతో బాధపడుతూ వైద్యం పొందుతున్న బలగం మొగిలిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ పరామర్శించి వారి ఆరోగ్య స్థితిపై ఆరా తీశారు. వారికి అందిస్తున్న చికిత్సల గురించి స్థానిక సంరక్ష హాస్పిటల్ మేనేజ్ మెంట్ తో మాట్లాడారు. వారికి అందించే సేవలలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆదేశించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బలగం మొగిలయ్యకు ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులు అతడి భార్య బలగం కొమరమ్మ, అతని కుమారుడు సుదర్శన్ కు మానసిక ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ మేనేజ్ మెంట్ డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సంరక్ష హాస్పిటల్ సిబ్బంది, మొగిలి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# రేపు నగరానికి గిరిజన కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ రాక

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రేపు వరంగల్ నగరానికి వర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఢిల్లీ నుంచి నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ సభ్యుడు జె.హుస్సేన్ నాయక్ వస్తున్నారని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు పీవీ రమణ తెలిపారు. వరంగల్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్నటువంటి గిరిజనులందరూ వచ్చి నేషనల్ కమిషనర్ ను కలువవచ్చున్నారు. ఎవరైనా ఉద్యోగాలలో, ప్రమోషన్లలో, రిజర్వేషన్ విషయంలో, డిపార్ట్మెంట్ లో వేధింపులు, భూ తగాదాలకు సంబంధించినవి, ఎలాంటి సమస్యలున్నా కమిషన్ కు విన్నవించవచ్చని తెలిపారు. ఆయన వరంగల్ కు మొదటిసారి వస్తున్న సందర్భంగా ప్రతి గిరిజనులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు పీవీ రమణ కోరారు.

# నేటితో ముగిసిన మజ్జిగ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం కమిటీ మెంబర్ గాజుల రాజేష్ వారి తండ్రి గాజుల శ్రీహరి జ్ఞాపకార్థం 20 కిలోల పెరుగుతో మజ్జిగ తయారుచేసి బాటసారులకు పంపిణీ చేశారు. లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ మాట్లాడుతూగత 48 రోజుల నుంచి ప్రతిరోజు దాతల సహకారంతో 20 కిలోల పెరుగుతో మజ్జిగ తయారు చేసి అందించడం జరిగింది. వాతావరణం చల్లబడడంతో నేటితో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ముగిస్తున్నామన్నారు. ప్రతిరోజు వారికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా చలివేంద్ర వద్ద పని చేసిన కార్య వర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల నాగరాజు, దుస్సా కృష్ణ, సింగం కృష్ణ, సభ్యులు కోట నరేష్, వంగ ఐలయ్య, సేవకులు శ్రీరాములు, శ్రవణ్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ బలరాం నాయక్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సీతక్క, జాటోత్ రామచంద్రనాయక్ , కోరం కనకయ్య, డా భూక్యా మురళి నాయక్, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా బలరాం నాయక్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# చేజారిన దేవదాసు పార్వతి పాత్ర






అనుకోకుండా వచ్చిన అవకాశం...అనుకోకుండానే చేజారింది. షావుకారు జానకి విషయంలో దేవదాసు చిత్రం సమయంలో జరిగింది. నిజానికి తొలుత షావుకారు జానకిని పార్వతి పాత్రకు ఎంపిక చేశారు ఏమయ్యిందో కానీ తరవాత సావిత్రిని ఎంపిక చేశారు. మొత్తానికి చిత్ర పరిశ్రమలో ఎవరి అదృష్టం ఎలా, ఎప్పుడు తలుపు తడుతుందో ఎవరూ చెప్పలేరు. ఒక్క సినిమా చాలు నటుల జీవితాలు మారిపోవడానికి. 'షావుకారు' చిత్రాన్నే తన ఇంటి పేరుగా మార్చుకుని ఎన్నో అద్భుతమైన పాత్రల్లో మెప్పించారు జానకి. ఇక అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'దేవదాసు' గురించి చెప్పడానికి పదాలు సరిపోవు. అయితే, ఈ పాత్రకు తొలుత అనుకున్నది షావుకారు జానకినేనట. ఓ సందర్భంలో దీని గురించి జానకి పంచుకున్నారు. నాకు గొప్పపాత్ర లభించిందని తెగ సంబరపడి పోయాను. అందుకు వారికి ధన్యవాదాలు కూడా తెలిపాను. 'ఓ దేవదా..' పాట రికార్డయితే, ఆ పాటను టేప్ రికార్డులో పంపారు. నేను వింటూ రోజూ సాధన చేయటం మొదలు పెట్టా. షూటింగ్ తేదీలను కూడా ఖరారు చేశారు. ఒకరోజు ఒకాయన మా ఇంటికి వచ్చి 'ఆ సినిమాకి నేను ÷నాన్స్ చేస్తున్నా. 'దేవదాసు'లో పార్వతి మీరు కాదు. ఇంకొక నటి చేస్తున్నారు' అని చెప్పి టేప్ రికార్డరు పట్టుకుపోయారు. నేను చాలా కుంగిపోయాను. ఆ తర్వాత ఆ పాత్రను సావిత్రి చేస్తున్నట్లు విన్నాను. అయితే, సినిమా చూశాక, ఒక గొప్ప నటి పార్వతి పాత్రలో అద్భుతంగా రాణించిందని సావిత్రిని మనసారా కౌగిలించుకొని, అభినందిచాను' అంటూ పార్వతి పాత్రను తాను చేయకపోవడం వెనుక కారణాన్ని చెప్పుకొచ్చారు.

# సిద్దార్థ్ కొత్త ప్రాజెక్ట్

గతేడాది చిన్నా సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న తమిళ నటుడు సిద్దార్థ్ తాజాగా తన కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిస్ యూ . కలథిల్ సంతిప్పోమ్, మాప్లా సింగం చిత్రాల ఫేమ్ ఎన్. రాజశేఖర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఆషికా రంగనాథ్ కథానాయికగా నటించబోతుంది. ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను ప్రముఖ నటుడు శివ కార్తికేయన్ ఎక్స్ వేదికగా విడుదల చేశాడు. ఈ పోస్టర్ చూస్తే.. రైల్వే స్టేషన్ నుంచి సిద్దార్థ్ వస్తున్నట్లు ఉంది. చాల రోజుల తరువాత ఈ పోస్టర్లో కొత్తగా కనిపిస్తున్నాడు. 7 మైల్స్ పర్ సెకండ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై శామ్యూల్ మాథ్యూ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. కరుణాకరన్, బాల, సాస్తిక రాజేంద్రన్ తదితరులు ఈ సినిమాల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# జూన్ 10న ట్రైలర్



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. వాటితో పాటు 'కల్కి' హ్యాష్ ట్యాగ్ కూడా ఎక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం సినీప్రియులను ఖుష్ చేస్తూ.. 'కల్కి 2898 ఏడీ' చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకోవడమే. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఓ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకుంది మూవీ యూనిట్. ఈ సినిమా ట్రైలర్ జూన్ 10న విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. ఇప్పటికే విడుదలైన దీని టీజర్, ప్రత్యేక వీడియోలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పుడు ట్రైలర్ వాటిని రెట్టింపు చేయడం ఖాయమని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ట్రైలర్‌ను థియేటర్‌లో ప్రదర్శించనున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఏపీలో ఎక్కువ థియేటర్‌లలో దీన్ని ప్రదర్శించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. అది కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు కల్కి టీమ్ ప్రమోషన్ జోరు పెంచింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు ఈ సినిమాలోని బుజ్జి, భైరవాల గిఫ్ట్‌లను పంపుతోంది. ఇప్పటికే రామ్ చరణ్, మహేశ్‌బాబు కుమార్తెలు ఈ బహుమతి అందుకోగా.. తాజాగా స్టార్ హీరో యశ్ పిల్లలు కూడా బుజ్జి-భైరవ స్టికర్లు అందుకున్నారు. త్వరలోనే మరికొంతమంది ఈ బహుమతులు అందుకోనున్నారు. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో టీమ్ యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.





# రెండో సారే అయినా.. ఎంతో అనుభవం ఉంది.

కన్నడ నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటించిన 'కాంతారా' ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఒక్క కన్నడంలోనే కాకుండా, ఆ సినిమా తెలుగుతో పాటు, మిగతా భాషల్లో సూపర్ డూపర్ హిట్ అయింది. అందులో రిషబ్ శెట్టి సరసన సప్తమి గౌడ అనే ఆమె కథానాయకురాలిగా నటించింది. రిషబ్ శెట్టి తో పాటు, సప్తమి గౌడకి కూడా మంచి పేరు వచ్చింది ఆ సినిమాలో. ఒక పల్లెటూరి అమ్మాయిగా, తరువాత ఫారెస్ట్ గార్డు గా సెలక్టు అయి, తన ఊరి వాళ్ళకి వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చినప్పుడు, ఎటువంటి భావోద్వేగాలు ఉంటాయి, అవన్నీ చక్కగా చేసి చూపించింది సప్తమి గౌడ. ఆ సినిమాలో రిషబ్ శెట్టికి జోడీగా నటించిన సప్తమి గౌడకి అది రెండో సినిమా. అంతకుముందు ఆమె 'పాప్ కార్న్ మంకీ టైగర్' అనే సినిమా మాత్రం చేసింది. రెండో సినిమా అయినా ఎంతో అనుభవం వున్న నటిలా చాలా చక్కని నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది సప్తమి గౌడ.'కాంతారా' తరువాత సప్తమి గౌడ 'వాక్సిన్ వార్' అనే సినిమాలో నటించింది. ఇది దక్షిణాది భాషలతో పాటు, హిందీలో కూడా నిర్మించారు, అక్కడ కూడా విడుదల చేశారు. ఇది ఒక వైద్య వృత్తికి సంబందించిన సినిమా. ఇందులో కోవిడ్ వ్యాధి వచ్చినప్పుడు ఆ వ్యాధి నివారణ కోసం శాత్రవేత్తలు ఎలా వ్యాధిని కనిపెట్టారు, వారికి కలిగిన అవరోధాలు, ఇంకా అటువంటి విషయాలతో ఈ సినిమా నిర్మించారు. వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాకి దర్శకుడు. ఈ సంవత్సరం ఆమె సినిమా 'యువ' కూడా విడుదలైంది. మార్చి 29న విడుదలైన ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది. 'కేజీఎఫ్' , 'సలార్' లాంటి సినిమాలు నిర్మాణం చేసిన హోంబలే ఫిల్మ్స్ ఈ సినిమాకి నిర్మాతలు కావటం విశేషం.

# పోటెత్తిన అభిమానం





**హోరెత్తుతున్న అభినందనలు**

**డాక్టర్ కడియం కావ్యకు శుభాకాంక్షల వెల్లువ**

**భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ లోక్ సభ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్యకి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ ప్రాంతాలనుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివాస్తున్నారు. దీంతో హనుమకొండలోని వారి నివాసం వద్ద పండగ వాతావరణం నెలకొంది. జై కాంగ్రెస్..జై కడియం కావ్య నినాదాలతో కాంగ్రెస్ కార్యకర్తలు సందడి చేస్తున్నారు. ఎంపీ కడియం కావ్యతో పాటు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

### అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ..

వరంగల్ ఎంపీగా ఘన విజయం సాధించిన తర్వాత డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి గురువారం మొదటి సారిగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అలాగే వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన తోడ్పాటును అందించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.



### నేతన్నల శుభాకాంక్షలు..

వరంగల్ (ఎస్సీ రిజర్వుడు)లోకసభ స్థానం నుంచి విజయఢంకా మోగించిన డాక్టర్ కడియం కావ్యను ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘన్ పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, ట్రస్ట్ బోర్డు ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది దాసరి ప్రేమ్ సాగర్, ట్రస్ట్ బోర్డు గౌరవ సలహాదారులు, ధీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత, ట్రస్ట్ బోర్టు డైరెక్టర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి గజ్జెల్లి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# కీలకంగా మారిన.. రెండో ప్రాధాన్యం ఓట్లు

**రేపు మధ్యాహ్నం విజేత తేలే అవకాశం**

**కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపులో టెన్షన్ నెలకొంది. ఇప్పటికే మూడు రౌండ్ల లెక్కింపు పూర్తి కాగా మొదటి ప్రియార్టీ ఓట్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,06,234 ఓట్లు రాగా బీఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి 87,356, బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి 34,516, స్వతంత్ర అభ్యర్థి అశోక్ గౌడ్ కు 27,493 ఓట్లు అభించాయి. ఇప్పటి వరకు మూడు రౌండ్ లలో 2,88,000 ఓట్ల లెక్కించగా వ్యాలిడ్ ఓట్లు 2,64,216గా ప్రకటించారు. అయితే చెల్లని ఓట్లు అభ్యర్థుల గెలుపు, ఓటములను ప్రభావితం చేసే విధంగా ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. దీంతో పోటీ చేసిన అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. కాగా తీన్మార్ మల్లన్న మొదటి రౌండ్ లో 7,670, రెండో రౌండ్ లో 7,001, మూడో రౌండ్ లో 4,208 ఓట్ల మెజారిటీ అభించింది. దీంతో మూడు రౌండ్లకు కలిపి తీన్మార్ మల్లన్నకు 18,878 లీడ్ లభించింది. నాలుగో చివరి రౌండ్ లో 48,013 ఓట్లను లెక్కించనున్నారు. నాలుగో రౌండ్ కూడా పూర్తి అయిన తర్వాత, చెల్లుబాటైన ఓట్లలో 50 శాతానికి ఒక ఓటు కలిపి గెలుపు కోటా నిర్ధారణ చేయనున్నారు. ఎలిమినేషన్ పద్దతిలో ద్వితీయ ప్రాధాన్యం ఓట్ల లెక్కింపు ద్వారా విజేత తేలనుంది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో విజేత తేలే అవకాశం ఉంది.

## అవకతవకలు జరుగుతున్నాయ్..

**ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి**



ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో అనేక అవకతవకలు జరుగుతున్నాయని బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆరోపించారు. నల్గొండ కౌటింగ్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ మేము వెలిబుచ్చే అంశాలు అన్నింటిని ఆర్ ఓ ఏకపక్షంగా వ్యవహరిస్తూ బుట్ట దాఖలు చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అడిగినా ఇవ్వడం లేదన్నారు. కౌంటింగ్ హాల్ 4లో 539 ఓట్ల మెజారిటీ ఉన్నప్పటికీ అంతా గోల్ మాల్ చేశారన్నారు. కాంగ్రెస్ అధిక మెజారిటీ ఉన్నదని అభూతకల్పనలు చేస్తున్నారన్నారు. మాకు మూడో రౌండ్ లో అనుమానాలు ఉన్నాయని, రీ కౌంటింగ్ చేయాలని కోరారు. ఆయన ఏకపక్షంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి 18,876 లీడ్ అంటూ ప్రకటన చేశారని ఆరోపించారు. రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కింపులో తారుమారు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు.



# గ్రాఫ్ పెరుగుతోంది

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**వరంగల్ వాయిస్, నర్సంపేట :** భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ రోజు రోజుకూ పెరుగుతోందని ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రకటించారు. మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో లోక్ సభ బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ తో కలిసి గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో బీజేపీ గతంతో పోల్చుకుంటే ఓటు బ్యాంకులో ఎంతో పురోగతిని సాధించిందన్నారు. ఆరు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో మూడు వేల లోపు ఓట్లు సాధించగా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో 24 వేల పైచిలుకు ఓట్లు సాధించామన్నారు. అందుకు కృషి చేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీలుండగా నర్సంపేటలో అత్యధిక ఓట్లు బీజేపీకి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గంలో విజయం సాధిస్తుందని గంట రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్తలు కృషి చేస్తే రానున్న మండల స్థాయిలో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచుల ఎన్నికలక్లో బీజేపీ సత్తా చాటుతుందన్నారు. ఈ పత్రిక సమావేశంలో వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ రామ్ చందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు, నియోజకవర్గ మండల ఇన్చార్జీలు, అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పలువురికి పరామర్శ..

వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు చీలువేరు రాజేందర్ సతీమణి శ్రీలత, 28వ డివిజన్ నాయకులు జల్లిపల్లీ మురళి తల్లి అంజలీదేవి ఇటీవల అకాల మరణం చెందడంతో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ విషయం తెలుసుకొని గురువారం వారి గృహాలకు వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు బీజేపీ డివిజన్ అధ్యక్షులు ముద్దసాని కృష్ణ, యండి రఫీ, నాయకులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com